కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఆపదుద్ధారక శ్రీ దుర్గాష్టకమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

ఆపదుద్ధారక శ్రీ దుర్గాష్టకమ్ - భావార్థముతో.

01. నమస్తే శరణ్యే శివే సానుకంపే
నమస్తే జగద్వ్యాపికే విశ్వరూపే।
నమస్తే జగద్వంద్యపాదారవిందే
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥

నీకు శరణు అన్నవారిని రక్షించి, శివుని దేవేరిగా, విశ్వవ్యాప్తమై, అన్ని జగములూ కొలిచే జగద్రక్షకురాలైన దుర్గామాతను సకల ఆపదలను తొలగించమని ప్రార్థిస్తున్నాను.

02. నమస్తే జగచ్చింత్యమానస్వరూపే
నమస్తే మహాయోగివిజ్ఞానరూపే।
నమస్తే నమస్తే సదానందరూపే
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥

ప్రాకృతిక స్వరూపమైన ముక్తి స్వరూపము కలదానవై, యోగులు దర్శించిన శాంతస్వరూపము కలదానవై, ఈ సంసార సాగరమును దాటించే జగన్మాతను సకల ఆపదలను తొలగించమని ప్రార్థిస్తున్నాను.

03. అనాథస్య దీనస్య తృష్ణాతురస్య
భయార్తస్య భీతస్య బద్ధస్య జంతోః।
త్వమేకా గతిర్దేవి నిస్తారకర్త్రీ
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥

అనాధలకు, దీనులకు శరణునిచ్చుదానవు, భయము, భీతిని కలిగి తపించు జీవులకు శరణు నిచ్చుదానవు, సంసార బాధలనుండి ముక్తి ప్రసాదించ మని దుర్గా మాతను ప్రార్థిస్తున్నాను.

04. అరణ్యే రణే దారుణే శత్రుమధ్యే
జలే సంకటే రాజగ్రేహే ప్రవాతే।
త్వమేకా గతిర్దేవి నిస్తార హేతుర్నమస్తే
జగత్తారిణి త్రాహి దుర్గే॥

అరణ్య మధ్యంలో, యుద్ధరంగంలో, శత్రువుల మధ్య, నీటిలో, రాజభవనంలో చిక్కుకుని బయటపడలేనివారికి దిక్కు నీవు తప్ప మరి ఇంకెవరు కలరు తల్లీ!

05. అపారే మహదుస్తరేత్యంతఘోరే
విపత్సాగరే మజ్జతాం దేహభాజామ్।
త్వమేకా గతిర్దేవి నిస్తారనౌకా
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥

దాటటానికి కష్టమై, తీరం కనపడని సముద్ర మధ్యంలో చిక్కుకున్న నౌకలమైన మాకు నీవు తప్ప ఇంకెవరు దిక్కు మాతా!

06. నమశ్చండికే చండదోర్దండ
లీలాసముత్ఖండితా ఖండలాశేషశత్రోః।
త్వమేకా గతిర్విఘ్న సందోహహర్త్రీ
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥

రాక్షస సమూహాలను భయంకరమైన రీతిలో ఖండ ఖండములుగా సంహరించిన చండిక అమాయకులను హింసించే వారిని శిక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

07. త్వమేకా సదారాధితా సత్యవాదిన్యనేకాఖిలా
క్రోధనా క్రోధనిష్ఠా।
ఇడా పింగళా త్వం సుషుమ్నా చ నాడీ
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥

సత్యస్వరూపిణిగా ఆరాధింపబడుతూ దుష్టులకు క్రోధ స్వరూపిణిగా, భక్తులకు శాంత స్వరూపిణిగా, ఇడా పింగళా సుషుమ్న నాడులను జాగృతపరచే దుర్గా మాతను ప్రార్థిస్తున్నాను.

08. నమో దేవి దుర్గే శివే భీమనాదే
సదా సర్వసిద్ధి ప్రదాతృస్వరూపే।
విభూతిః సతాం కాలరాత్రిస్వరూపే
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥

శివుని అర్థ శరీరిణిగా భక్తులకు అన్ని కోరికలు సిద్ధింపచేయుదానిగా, దుష్టులకు కాళరాత్రిగా వెలిగే దుర్గా మాతను మా ఆపదలు తొలగించమని ప్రార్థిస్తున్నాను.

09. శరణమసి సురాణాం సిద్ధవిద్యాధరాణాం
మునిమనుజవరాణాం వ్యాధిభిః పీడితానామ్।
నృపతిగృహగతానాం దస్యుభిస్త్రాసితానాం
త్వమసి శరణమేకా దేవి దుర్గే ప్రసీద॥

దేవతలు, సిద్ధులు, విద్యాధరులు, మునులు, మనుజులు, రాజులు, వ్యాధి పీడితులు అందరికీ శరణు నీవేకదా మాతా!

ఓం నమో దుర్గాయై నమః

ఓ దుర్గా మాతా నేను నిన్ను పవిత్రమైన , నిష్కళంకమైన హృదయముతో ప్రార్థించుచున్నాను.
నాకు సర్వే సర్వత్రా విజయమును ప్రసాదించుము.

// ఇతి ఆపదుద్ధారక శ్రీ దుర్గా స్తోత్రమ్ సంపూర్ణమ్ //

– – – = – – –

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)